శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

గూడూరు మున్సిపాలిటీలో ముగిసిన నామినేషన్ల ప్రక్రియ



గూడూరు, నవంబర్ 16, ప్రభాతవార్త గూడూరు పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నామినేషన్లు అయితే పూర్తయ్యాయి. గూడూరు చైర్ పర్సన్ పోటీకి 12 మంది అభ్యర్థులు నామినేషన్ వేసారు. టిడిపి నుంచి ముగ్గురు, వైసీపీ నుంచి ఆరు మంది, బీఎస్పీ నుంచి ఒకరు, కాంగ్రెస్ నుంచి ఇద్దరు నామినేషన్స్ వేయడం జరిగింది. అదే విధంగా 48 వార్డులకు గాను కౌన్సిలర్లుగా మొత్తం 299 మంది కౌన్సిలర్‌గా నామినేషన్ వేసారు. బిజెపి నుంచి 14 మంది, సిపిఐ నుండి 5 మంది, కాంగ్రెస్ నుండి 14 మంది, టిడిపి నుండి 129 మంది, వైసీపీ నుండి 94 మంది, జనసేన నుండి 18 మంది నామినేషన్ వేయడం జరిగింది. పదేళ్ల తర్వాత జరుగుతున్న ఎలక్షన్ అందుప్ల అభ్యర్థులు ఆశావాహులందరూ కూడా భారీ ఎత్తున నామినేషన్లు వేయడానికి ముందుకొచ్చారు.

కార్తీకశోభతో అలరాడిన జొన్నవాడ క్షేత్రం



బుచ్చి నవంబర్ 16 ప్రభాతవార్త పవిత్ర పుణ్య క్షేత్రమైన జొన్నవాలోని శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి సన్నిధి కార్తీక మాసం మొదటి సోమవారం కార్తీకదీప శోభతో అలరాడింది. వైభవంగా అన్నాభిషేకం, మహాన్యాసపూర్వక ,రుద్రాభిషేకాలు నిర్వహించారు. కోటిసోమవారం దానికి తోడు శ్రవణా నక్షత్రం కావడంతో భక్తులు పోటేత్తారు. అర్చకులు వేదమంత్రచ్ఛోరణ నడుమ స్వామి వారికి పూజాలు,అభిషేకాలు చేశారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆర్యభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి, పాలక మండలి సభ్యులు పర్య వేక్షించారు.భక్తులకు ప్రసాదాలు అందజేశారు.

ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

- నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులకు అభినందనలు
- ప్రజలు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి
- రానున్న పంచాయతీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలి
- గ్రామాల్లో బలమైన సమన్వయంతో ఏకగ్రీవాలకు కృషి చేయాలి
- ఎలాంటి వ్యక్తిగత విభేదాలకు, బేధాభప్రాయాలకు తావివ్వకుండా ముందుకు సాగాలి
- కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట
- పార్టీ కార్యకర్తల కృషి, త్యాగాలే విజయానికి పునాది
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు, నవంబర్ 16, ప్రభాతవార్త - వైద్యం: ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సమాయత్తం కావడమే లక్ష్యంగా నెల్లూరులోని సంతపేటలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాసంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సమావేశం ప్రారంభ మైంది. ఈ సమావేశంలో అనంతసాగరం, మర్రిపా డు, ఆత్మకూరు రూరల్ మండలాలకు చెందిన నూత నం గా ఎన్నికైన ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులతో పాటు మండల స్థాయి పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ఏఎంసీ, పీఏసీఎస్ అధ్యక్షులు, వాటర్ యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులు, పార్టీ కార్యకర్తల అహర్నిశల కృషి, నాయకుల సమష్టి ప్రయత్నాల వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ విజయం కేవలం పదవులు సాధించ డానికే పరిమితం కాకుండా ప్రజలకు మరింత మెరు గైన సేవలు అందించడానికి లభించిన గొప్ప అవకా శంగా, బాధ్యతగా భావించాల ని సూచించారు. పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడు తున్న కార్యకర్తల శ్రమ, అంకితభావం, నాయకుల సమష్టి కృషి ఫలితంగానే కూటమి అభ్యర్థులకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభించిందన్నారు. ఎన్నికల సమయంలో కార్యకర్తలు చూపిన ఐక్యత, పట్టుదల అభినందనీయమని, ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం ఉండేలా నాయకత్వం కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభు త్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్‌లతో కలిసి కూటమి నాయకత్వం రాష్ట్ర ప్రగతికి సమష్టిగా కృషి చేస్తోందన్నా రు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నామని వివరించారు.

మిగతా 4 పేజీలో,

సింహపురిలో 11వ లక్ష దీపోత్సవానికి శ్రీకారం

- భూమిపూజ నిర్వహించి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన వీపీఆర్ దంపతులు
- డిసెంబర్ 4, 5, 6 తేదీల్లో వీఆర్సీ గ్రౌండ్స్‌లో మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక వేడుకలు
- భక్తులే స్వయంగా అభిషేకం చేసుకునే అవకాశం
- 9 అడుగుల భారీ శివలింగం, రామేశ్వరం జ్యోతిర్లింగం, అహోబిలం నమూనా ఆలయాలు ప్రత్యేక ఆకర్షణ
- భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలి
- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు



నెల్లూరు, నవంబర్ 16, ప్రభాతవార్త - వైద్యం నెల్లూరులో 11వ కార్తీక మాస లక్ష దీపోత్సవ నిర్వహణకు శ్రీకారం చుట్టారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో సోమవారం వేద మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం లక్ష దీపోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించారు. వీపీఆర్ ఫౌండేషన్ నిర్వహణలో డిసెంబర్ 4, 5, 6 తేదీల్లో నెల్లూర లోని వీఆర్సీ గ్రౌండ్స్‌లో ఈ ఆధ్యాత్మిక వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. 11 ఏళ్లుగా దీపోత్సవాలుఈ సందర్భంగా వీపీఆర్ దంపతులు మాట్లాడుతూ పరమశివుని అనుగ్రహం, ప్రజల సహకారంతో నెల్లూరులో వరుసగా 11వ సంవత్స రం కార్తీక మాస లక్ష దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశం రావడం తమ అదృష్టంగా భావిస్తున్నాము ని పేర్కొన్నారు. ఈ ఏడాది ఎన్నికల కోడ్ కారణంగా కొంత జాప్యం జరిగినప్పటికీ, భక్తులందరికీ కనువిం దు చేసేలా ఉత్సవాలను నిర్వహిస్తామని వెల్లడించా రు. భక్తులకు కనువిందుగా ప్రత్యేక ఆలయ నమూనాలుఈ ఏడాది ఉత్సవాల్లో రామేశ్వరం జ్యో తిర్లింగం, అహోబిలం లక్ష్మీనరసిం హ స్వామి నమూనా క్షేత్రాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేయను న్నట్లు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. ప్రధాన ఆకర్షణగా నిలిచే 9 అడుగుల భారీ శివలిం గానికి భక్తులందరూ స్వయంగా అభిషేకం చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని వెల్లడించారు. మూడు రోజుల పాటు పరమశివునికి ప్రీతిపాత్రమైన దీపారా ధన, రుద్రాభిషేకం, భస్మాభిషేకం వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

- మూడు రోజుల పాటు విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు డిసెంబర్ 4 - లక్ష దీపోత్స వ ప్రారంభంపుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతీ మహాస్వామి వారి చేతుల మీదుగా వీఆర్సీ గ్రౌండ్స్‌లో లక్ష దీపోత్సవం ప్రారంభం కానుంది. వేద మంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజలతో ఉత్స వాలకు అంకురార్పణ జరగనుంది. డిసెంబర్ 5 - విశేష అభిషేకాలు, అర్చనలు సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి 108 మంది దంపతులతో 108 కేజీల తేనెతో విశేష అభిషేకం, ప్రత్యేక పూజలు, రుద్రహోమం నిర్వహించనున్నారు. అదే రోజు లక్ష్మీనరసింహ స్వామివారికి గంధం అలంకరణ మహోత్సవం, లక్ష తులసీ అర్చన జరగనున్నాయి. డిసెంబర్ 6 - చండీహోమం, సామూహిక వ్రతాలు, చండీ హోమంతో పాటు 501 మంది దంపతులతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించనున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుంది. శ్రీశైలం నుంచి తీసుకువచ్చే ఉత్సవమూర్తులతో శివపార్వతుల కల్యాణ మహోత్సవం జరగనుంది. ఈ మూడు రోజుల పాటు ప్రముఖ స్వామీజీల ఆధ్యాత్మిక ప్రవచనాలు, భక్తి సంగీతం, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించనున్నాయి. భక్తులందరికీ వీపీఆర్ దంపతుల ఆహ్వానంకార్తీక మాసంలో నిర్వహించే ఈ మహత్తర ఆధ్యాత్మిక వేడుకల్లో నెల్లూరు జిల్లా ప్రజలు, శివభక్తులు, ఆధ్యాత్మిక ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరమశివుని కృపకు పాత్రులు కావాలని వీపీఆర్ దంపతులు కోరారు. లక్ష దీపోత్సవ నిర్వహణకు సహకరిస్తున్న కమిటీ సభ్యులు, వేద పండితులు, వాలంటీర్లు, అధికారులు, భక్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



కావలి ఎమ్మెల్యే సమక్షంలో నామినేషన్ దాఖలు చేసిన కూటమి చైర్మన్ అభ్యర్థి భరత్ కుమార్





కావలి, నవంబర్16, ప్రభాతవార్త కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సమక్షంలో కూటమి నేతలతో కలిసి కావలి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుండ్లపల్లి భరత్ కుమార్ సోమవారం ఎన్నికల అధికారి అయిన కావలి ఆర్డిఓ ఎలీషా బాబుకు నామినేషన్ పత్రాలను సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు కావలి పట్టణాన్ని కనకపట్నంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమని తెలియజేశారు. కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు శ్రమించి మున్సిపల్ అభ్యర్థిగా గుండ్లపల్లి భరత్ కుమార్ ను 44 వార్డులలో పోటీ చేయుమున్న కూటమి పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నాకు ఇచ్చిన భారీ మెజార్టీ తరహాలోనే భరత్ కుమార్ కు ఇచ్చి గెలిపించాలని కావలి పట్టణ ప్రజలను కోరారు. కూటమి చైర్మన్ గెలిస్తే కావలి అభివృద్ధి మరింత వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. నేటి నుంచే ఎన్నికల ప్రచార ప్రారంభమవుతుందని ప్రతి ఇంటి ముంగిటకు కూటమి నాయకులు, కార్యకర్తలు వెళ్లి కూటమి ప్రభుత్వం కావలి పట్టణాన్ని చేసిన అభివృద్ధి గురించి తెలుపుతూ ఓటర్లను కూటమి పార్టీలకు ఓటు వేయాలని అడగడం జరుగుతుందన్నారు. కూటమి పార్టీల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుండ్లపల్లి భరత్ కుమార్ మాట్లాడారు కావలి ప్రజలకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించేందుకు తనను మున్సిపల్ చైర్మన్ గా ఆదరించాలని కోరారు. ఎమ్మెల్యే సహకారంతో కావలి పట్టరాని అభివృద్ధి చేసి చూపించడం జరుగుతుందన్నారు. ముస్లిం మైనారిటీలు గతంలో నన్ను ఎంతగానో ఆదరించాలని అదే ఆదరణ త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా చూపించాలన్నారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి, షాదీ మంజిల్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ముస్లింలకు కావలి పట్టణంలో ఒకే ఒక్క బరిల్ గ్రౌండ్ ఉందని ఎమ్మెల్యే సహకారంతో ఇంకొక బరిల్ సౌండ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మసీదులలో ఉండేవారు అందరూ పేదవారేనని వారందరికీ నివాస వసతి కల్పించడం జరుగుతుందన్నారు. కుల మతాలకు, పార్టీలకు అతీతంగా తనను గెలిపించి కావలి పట్టణ అభివృద్ధికి పాటుపడాలన్నారు. జనసేన పార్టీ కావలి నియోజకవర్గ సమన్వయకర్త మన్నె మాల సుకుమార్‌రెడ్డి మాట్లాడారు.. బీసీ అభ్యర్థికి అవకాశం కల్పించడం కూట మి సామాజిక న్యాయానికి నిదర్శనం అన్నారు. భరత్ కుమార్ యాదవ్ గతంలో కూడా వైస్ చైర్మన్‌గా కౌన్సిలర్ గా చేసిన అనుభవం కూడా ఉందన్నా రు. డబుల్ ఇంజన్ సర్కార్ తో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో కావలి పట్టణాన్ని అత్యంత సుందరంగా అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందన్నారు. గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్ ని ప్రతి ఒక్కరు ఆదరించాలన్నారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సమక్షంలో నామినేషన్ దాఖలు చేసిన వైసీపీ చైర్మన్ అభ్యర్థి శివకుమార్‌రెడ్డి





కావలి, నవంబర్16, ప్రభాతవార్త కావలి మాజీ ఎమ్మెల్యే, వైసిపి కావలి నియోజకవర్గ ఇంచార్జ్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సమక్షంలో వైసిపి కావలి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి సోమవారం ఎన్నికల అధికారి అయిన కావలి ఆర్డిఓ ఎలీషా బాబుకు నామినేషన్ పత్రాలను సమర్పించడం జరిగింది.

మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి మాట్లాడారు వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సౌమ్యుడు కావలి పట్టణానికి చిరపరిచితులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి వైసిపి కావలి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయుమున్నారని ఆయనను పట్టణంలోని 44 వార్డులలో పోటీ చేయుమున్న వైసిపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కావలి పట్టణాన్ని అభివృద్ధి చేయడమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. వైసిపి పార్టీని ఆదరిస్తే కావల పట్టణాన్ని కావల పట్టణాన్ని మరెంతగానో అభివృద్ధి చేయడం జరుగు తుందన్నారు. పట్టణంలో డ్రెయిన్లు, రోడ్లు పారిశుధ్యం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర తదితర మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. సదుపాయాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుం దన్నారు. కావలి నియోజకవర్గం లో ఐదు సార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా విశేష సేవలు అందించిన స్వర్గీయ కలిగి యానాదిరెడ్డి కి అత్యంత సన్నిహితులుగా ఉండడమే కాకుండా గత 15 సంవత్సరాలుగా వైసిపి పట్టణ అధ్యక్షులుగా విశేష అనుభవంతో సేవలు అందించిన కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరారు. వైసిపి కావలి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి మాట్లాడారు.. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనలతో కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కూడా ఆశీస్సులతో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయడం జరిగిందని తెలియజేశారు. కావలి పట్టణంలో అభివృద్ధి అంటే ఏ విధంగా ఉంటుందో చేసి మూపించడం జరుగుతుందన్నారు. కావలి పట్టణంలో ఏ చిన్న సమస్య వచ్చిన తీరుస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. మాజీ ఎమ్మెల్యేకి కావలి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ఆశయం ఉందని ఆయన ఆశయాలకు అనుగుణంగా కావలి పట్టణాన్ని తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలు నన్ను ఆదరించాలని అదేవిధంగా 44వార్డులలో పోటీ చేయుమున్న వైసిపి అభ్యర్థులను కూడా ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయోద్యమకారుల చేసిన కృషితోనే గ్రంథాలయాలు అభివృద్ధి



నెల్లూరు, నవంబర్ 16, ప్రభాతవార్త - వైద్యం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మూడవ రోజున నెల్లూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, భారత గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ దేశవ్యాప్తంగా గ్రంథాలయ ఉద్యమానికి చేసిన విశేష కృషిని వక్తలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి, సిబ్బందితో పాటు వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక పాఠశాల విద్యార్థులు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. వారోత్సవాల నిర్వహణలో విశేష కృషి చేస్తున్న గ్రంథాలయ సిబ్బందికి, పాల్గొన్న విద్యార్థులకు ఈ సందర్భంగా కార్యదర్శి కుమార్ రాజా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

వైసీపీలో చేరిన రుద్రకోట టిడిపి నేతలు



కావలి, నవంబర్ 16, ప్రభాతవార్త కావలి రూరల్ మండలం రుద్రకోట పంచాయతీకి చెందిన టిడిపి నేతలు ఉప్పు చిన్న కోటేశ్వరరావు, వల్లపు సుబ్బయ్య, సుబ్బయ్యలు టిడిపిని వీడి వైసిపి కావలి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సమక్షంలో సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో వైసిపి పార్టీలో చేరడం జరిగింది. వీరికి మాజీ ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడారు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి ల మీద నమ్మకంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో రుద్రకోట వైసిపి సర్పంచ్ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు.

కావలి ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరిన 20 గిరిజన కుటుంబాలు



కావలి, నవంబర్ 16, ప్రభాతవార్త కావలి రూరల్ మండలం, మన్నగదిన్నె పంచా యితీ పరిధిలోని గిరిజన కాలనీకి చెందిన సుమారు 20 వైసీపీ కార్యకర్తల కుటుంబాలు ఆ పార్టీని వీడి, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సమక్షంలో సోమవారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన కాలనీల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మన్నగదిన్నె టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కావలి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థులుగా 21 మంది నామినేషన్లు దాఖలు



కావలి,నవంబర్ 16, ప్రభాతవార్త గత ఏడు సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న కావలి మున్సిపల్ ఎన్నికలకు కావలి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థుల నామినేషన్ల పర్వం సోమవారంతో ముగియడం జరిగింది. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగిన నామినేషన్ల కార్యక్రమంలో మొత్తం 21 మంది నామినేషన్లను ఎన్నికల అధికారి అయిన కావలి ఆర్డిఓ ఎలీషా బాబుకు అందజేయడం జరిగింది. ప్రధానంగా కూటమి పార్టీల నుండి బిజెపి అభ్యర్థి గుండ్లపల్లి భరత్ కుమార్, ప్రతిపక్ష పార్టీ అయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా మైనంపాటి ఏసురత్నం, మైనంపాటి మేరీ గ్రేస్, పి.కాంతారావు, గర్రె సురేష్ బాబు లు మరి కొంతమంది మొత్తం 21నామినేషన్లను దాఖలా చేయడం జరిగింది. నామినేషన్ సెంటర్ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కావలి డిఎస్పి వివి.రమణ కుమార్ ఆధ్వర్యంలో గట్టు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ నామినేషన్లు వేసే వారికి అన్ని సౌకర్యాలను కల్పించడం జరిగింది. నామినేషన్లు వేసేవారు ప్రశాంతంగా నామినేషన్లు వేయడంతో నామినేషన్ల కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

ఎట్టకేలకు పెట్టిలో పడిన అల్లూరు నగర పంచాయితీ నామినేషన్లు



అల్లూరు, నవంబర్ 16 ప్రభాతవార్త : అల్లూరు నగర పంచాయితీ ఏర్పడి ఏడు సంవత్సరాలు పాటు అధికారులు పాలనలో నడుస్తూ కోర్టు ఆదేశాలను ఎన్నికల కమిషన్ పాటిస్తూ అల్లూరు నగర పంచాయితీకి ఎన్నికల నజరానా మోగించిన 14, 15తారీఖుల్లో నగర పంచాయితీ కి రెండు రోజులు పాటు ఒక్క నామినేషన్ కూడా దాఖలు చేయకుండా అల్లూరు నగర పంచాయితీ పరిధిలోని ప్రజలు అధికారులు నాయకులు ఒకేమాట మీద ఉండగా సరిగ్గా మద్యాహ్నం ఒంటిగంట నుండి నామినేషన్ల పర్వం ఊపు అందుకుంది. నగర పంచాయితీకి ఎస్టీలకు ఛైర్మెన్ పదవి కేటాయించగా ఏడు మంది ఛైర్మెన్ అభ్యర్థులుగా చివరి రోజున నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. వాటిలో వైసిపి అభ్యర్థులు ముగ్గురు, టిడిపి అభ్యర్థులు ముగ్గురు ఒకరు నగర పంచాయితీలోని నాలుగువార్డులు కలిగిన నార్త్ మోపూరు ప్రజలు నాయకులు వార్డు మెంబర్లగా నామినేషన్లు వేయకుండా ఎన్నికలను బహిష్కరించారు. నగర పంచాయితీలోని అల్లూరు సింగపేట ప్రజలు నాయకులు వార్డు మెంబర్లకు నామినేషన్లను దాఖలుచేశారు. ఎక్కువ మంది వార్డు మెంబర్లుగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ల పర్వాన్ని పకడ్బందీగా నెల్లూరు అడిషనల్ ఎస్పి కె.సౌజన్య ఎన్నికల అధికారులు, మండల తహశీల్దార్ ఏ.నవీన్‌కుమార్, కమిషనర్ ఫణికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్, పోలీస్ యంత్రాంగం, సిబ్బంది ఏర్పాట్లను జాగ్రత్తగా పర్యవేక్షించారు.

బీదాను కలిసిన బీజేపీ జిల్లా నేతలు



నెల్లూరు అగ్రికల్చర్, నవంబర్16, ప్రభాతవార్త భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సర్దుబాటులో భాగంగా కేటాయించిన సీట్లలో పట్టు సాధించింది. గత నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఏడు స్థానాల్లో పోటీ చేయగా ఆరు సీట్లను కైవసం చేసుకొని విజయం వైపు దూసుకెళ్లిన విషయం తెలిసిందే. ఈ కోవలో కావలి మున్సిపల్ చైర్మన్ పదవిని బిజెపి ఆశించింది. ఈ పదవిని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్ కుమార్ యాదవ్ కి కూటమి సర్దుబాటులో భాగంగా కేటాయించారు. దీనిపై బీజేపీ శ్రేణుల్లో హర్షాతి రేఖాలు వ్యక్తం అవుతున్నాయి. కావలి మున్సిపల్ చైర్మన్ పదవి కేటాయించడంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర కీలక పాత్ర పోషించారు. ఇందులో భాగంగా ఆయనను తన స్వగృహంలో సోమవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ రావూరి అశోక్, కార్పొరేటర్ రఘు నాథరాజు, మండ్ల ఈశ్వరయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

కలువాయి నవంబర్ 16 ప్రభాతవార్త : హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి పడిపూజా కార్యక్రమాన్ని కలువాయి గ్రామదేవత శ్రీకలువాయమ్మ అమ్మవారి దేవస్థానం నందు సోమవారం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గణపతి ,అయ్యప్ప, సుబ్రమణ్యంస్వామి, పంచలోహ విగ్రహాలను విశేషంగా పూలతో దీపాలతో అలంకరించి కొలువు తీర్చారు. కార్యక్రమంలో భాగంగా స్వామి వార్లకు పంచామృ తాబిషేకంఅష్టోత్తర సహస్రనామ పూజా కార్యక్రమాలతో పాటు భజన కార్యక్రమాలను అయ్యప్ప భక్తులు నిర్వహించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్నా అయ్యప్పస్వాములు,గ్రామ ప్రజలు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపీణి చేశారు. అయ్యప్ప పడిపూజా కార్యక్రమాన్ని కలువాయి జడ్పిటిసి పంచేటి శ్రీలిఖిత,డాక్టర్ రాజేష్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈరోజు శబరిమలైలో స్వామి వారి ఆలయ ద్వారాలను తెరచి భక్తులకు దర్శనభాగ్యం కలిగిస్తున్న సందర్భంగా కలువాయిలో స్వామి వారి పడిపూజా కార్యక్రమాన్ని ఇదే సమయంలో ప్రారంభ ంచడం ఆనవాయితీ అని గురుస్వామి ఎ.మల్లికార్జునయ్య తెలిపారు.



మార్కండేయపురం పాఠశాలకు క్రీడా సామాగ్రిని అందించిన ఎన్ఆర్ఐ

కావలి, నవంబరు16, ప్రభాతవార్త : కావలి మండలం మార్కండేయపురం ప్రాథమిక పాఠ శాలకు 6వేల రూపాయల విలువైన క్రీడా సామా గ్రిని ఎన్నారైలు బత్తుల పృథ్వీరాజ్, ప్రియల దాతృత్వంతో ఉపాధ్యాయిని బి.హంస వేణి ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థిని విద్యార్థులకు క్రీడా పరికరాలను అందించి స్ఫూర్తిని నింపారు.



ప్రధానోపాధ్యాయులు పి.చెన్న కృష్ణయ్య మాట్లాడుతూ బత్తుల.పృథ్వీరాజ్, ప్రియ,చివాన్,గాన్య కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. గతంలో వారు బాలబాలికలకు విద్యాసామాగ్రి,తిను బాండా రాలను అందించిన విషయాన్ని గుర్తు చేశారు.వారి దాతృత్వాన్ని కొనియాడారు. క్రీడలు మానసిక,శారీరక వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. సెల్ ఫోన్‌లో ఆడే గేములు అనారో గ్యాన్ని కలిగిస్తే,ఫీల్డ్ మీద ఆడే ఆటలు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని వివరించారు.ఉపాధ్యాయులు టి.రామ కృష్ణారెడ్డి విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

జోరుగా గేదెల దొంగతనాలు

ఉదయగిరి, నవంబర్16, ప్రభాతవార్త : ఉదయగిరి ప్రాంతంలో జోరుగా గేదెల దొంగతనాలు జరుగుతున్నాయి. కేవలం పాడిన నమ్ముకుని జీవనం సాగించే పాడి రైతులు తీవ్ర ఆవేదనకు ఆందోళనకు గురవుతున్నారు. మేత కోసం వదిలిన గేదెలను పథకం ప్రకారం అడవిలోనే పట్టుకొని తరలిస్తున్నారని కాలు రైతులు ఆరోపిస్తున్నారు. వందల సంఖ్యలో గేదెలు ఇప్పటికి మాయమైపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు రైతులు అడవుల్లో వేరే పల్లెటూర్లలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. అయినా కూడా ఫలితం లేకపోవడంతో నిరాశతో వెనుతిరుగుతున్నారు. స్థానిక రైతులు తమ తప్పిపోయిన గేదెలను వెతికే క్రమంలో మాసాపేట అడవిలో దున్నపోతును కట్టి ఉంచిన దృశ్యం చూసి దాన్ని విడిచిపెట్టి ఇది కూడా దొంగల పనే అంటూ నిర్ధారించుకున్నారు. టోల్ గేట్ల దగ్గర పోస్టుల దగ్గర పోలీసులు నిగా ఏర్పాటు చేయాలని గేదలను తరలించే క్రమంలో ఎక్కడి నుంచి కొనుగోలు చేశారు ఎక్కడికి తీసుకెళ్తున్నారు అని వివరాలు నమోదు చేసుకుంటూ ఉంటే గేదెల దొంగతనాలు ఆప వచ్చును అని రైతులు సూచిస్తున్నారు.



అప్పసముద్రం గ్రామంలో ప్రజలతో మమేకం

- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అప్పసముద్రం గ్రామంలో ప్రజలతో ఆత్మీయ సమావేశం

ఉదయగిరి, నవంబర్16, ప్రభాతవార్త : ఉదయ గిరి మండల పరిధిలోని అప్ప సముద్రం గ్రామంలో ప్రజలతో మమేకం అయినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామం లోని పెద్దలను, ప్రజలను కలుసుకుని వారి యోగక్షే మాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, గ్రామం లో నెలకొన్న సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించడం జరిగింది.ప్రజల మధ్య ఉంటూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమం కొనసాగింది.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరవనీ యులు చేజర్ల సుబ్బారెడ్డి, మాజీ జెడ్పీటీసీ మోదీ రామాంజనేయులు గ్రామ ప్రజలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కలిగిరి మండలంలో పంచాయితీలకు బారీ స్తాయిలో నామినేషన్లు

కలిగిరి, నవంబర్16, ప్రభాతవార్త: పంచాయితీ పోరులో రెండవ రోజు పంచాయితీలకు, వార్డులకు అధిక సంఖ్యలో నామినేషన్లు ధాఖల ైనాయి. కలిగిరి మండలంలోని 23పంచా యితీలకు సంభందించి 5 సెంటర్లను ఏర్పాటు చేసి ఈ 5సెంటర్లనుండి సర్పంచి అబ్యర్థులు, వార్డు సబ్యులకుసంభందించి పోటీ చేసే అబ్యర్థు లనుండి దరకాస్తులు శ్వీకరించగా మొదటిరోజు సర్పంచి అబ్యర్థులకు సంభందించి కేవలం 6నామినేషన్లు మాత్రమేధాఖలు కాగా,వార్డు నంబర్లకు సంభందించి 12నామినేషన్లు దాఖలైనాయి.రెండవ రోజుతిది,వా రం బాగుండడంతో అధిక శాతం నామినేసన్లు ధాఖలైనాయి.సాయంత్రం 5దాటినా పోటీచేసే అబ్యర్థులు తమ నామినేషన్లు వేసేందుకు క్యూలలో నిలుచొనే ఉన్నారు.సర్పంచిలకు రెండవ రోజు 68 నామినేషన్లు ధాఖలు చేయగా వార్డు సబ్యులకు 236 నామినేషన్లు ధాఖలైనట్లు కలిగిరి యంపిడిఒ కె.ప్రత్యూష తెలి పారు.ఇందులో అత్యదికంగా కలిగిరి పంచాయితీకిసంభందించి వార్డులకు36నామినేషన్లు వేయగా అత్య ల్పంగా పడమర గుడ్లదొన పంచాయితీ వార్డులకు సంభందించి 3నామినేషన్లు ధాఖలైనట్లు యంపిడిఒ తెలిపారు.



వైభవంగా కోటి సోమవారం పూజలు



కోవూరు, నవంబం16 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో వచ్చే కోటి సోమవారం పర్వదినం సందర్భంగా ఆలమాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ప్రాత:కాలమునే మహిళలు ఆలయంలో పూజలు చేపట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో వమన్యాసపూరక రుద్రాభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దఎత్తున మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో రుత్విక్కులు మురళిస్వామి, వంశీ స్వామి, సాయి స్వామి, శేఖర్‌స్వామి, శ్రీనివాసులు స్వామి, తదితరులు ఉన్నారు.

పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

: తహశీల్దార్ ఏ.లక్ష్మీ ప్రసన్న

విడవలూరు, నవంబరు 16 ప్రభాతవార్త: ప్రజల నుంచి పీజీఆర్ఎస్ ద్వారా వివిధ సమస్యలపై అందిన అర్జీల పరిష్కారంలో గ్రామ వీఆర్వోలు జాప్యం చేయకుండా వేగవ ంతమైన చర్యలు చేపట్టాలని తహ శీల్దార్ ఏ. లక్ష్మీ ప్రసన్న సూచిం చారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాల యంలో నిర్వహి ంచిన అవగా హన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపేలా వీఆర్వోలు బాధ్యతా యుతంగా పని చేయాలని తెలిపారు. అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అంశాలపై త్వరితగతిన విచారణ చేపట్టి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.అలాగే భూముల రీ సర్వేకు సంబంధించి గ్రామ సర్వేయర్లకు పలు సూచనలు చేశారు. రీ సర్వే పనులను సమన్వయంతో, పక్కాగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ అబ్దుస్ సలాం, మండల సర్వేయర్ శ్రీలతబాయి, సీనియర్ అసిస్టెంట్ సుధీర్, జూనియర్ అసిస్టెంట్ ధనుష్, మండలంలోని వీఆర్వోలు పాల్గొన్నారు.



సాంప్రదాయబద్ధంగా మహాపడి పూజ

కోవూరు, నవంబం16 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న గ్రామ దేవత శ్రీ నాగవరపమ్మ దేవస్థానంలో సోమవారం కోవూరు అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో మహాపడి పూజా కార్యక్ర మాలను అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదా యబ ద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పాల్గొని అయ్యప్ప దీక్షకు సంబం ధించిన పూర్తి వివరాలను అయ్యప్పలకు వివరిం చారు. అయ్యప్ప మాల ధరించిన ప్రతి భక్తుడు అత్యంత నిష్టలతో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలన్నారు. అనంతరం అయ్యప్ప పడి పూజాకాం ర్యక్రమంలో చేపట్టిన భక్తి గీతాలు ప్రతి ఒక్కరిని అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అయ్యప్పలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పెద్దఎత్తున భక్తుల సహకారంతో ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకుముందు 18 మెట్లకు కర్పూర హరతులు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



బీపీ, షుగర్ వ్యాధుల అదుపు హోమియోతోనే సాధ్యం

కోవూరు, నవంబం16 ప్రభాతవార్త : ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న బీపీ, షుగర్ వ్యాధు లను అదుపు చేసేందుకు హోమియో మం దులతోనే సాధ్యమని ఇనమడుగు హోమియో వైద్యుడు డాక్టర్ కరుణాకర్ తెలిపారు. కోవూరు లోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన హోమియో శిబిరంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 60 శాతం బీపీ షుగర్ వ్యాధులతో బాధ పడుతున్నట్లు అంఫనా వేశార న్నారు. ఈ వ్యాధిని అదుపు చేయకపోతే భవిష్య త్తులో అనేక ప్రమాదాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వేరే ప్రత్యామ్నాయాల వైపు రోగులు ఎదురు చూడకుండా ఆహార నియమాలపై దృష్టి పెట్టిహోమియో మందులు వాడుకుంటే క్రమం తప్పకుండా నయం చేసుకోవచ్చన్నారు. ప్రస్తుతం ఇనమడుగులో ఉన్న హోమియో వైద్యశాలకు ప్రతిరోజు 40 నుంచి వ50 మంది రోజులు వచ్చి పరీక్షలు నిర్వహించుకుంటున్నారన్నారు. ఈ మందులు వాడడం వలన ఎటువంటి దుష్పలితాలు వచ్చే అవకాశం లేదన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, తదితరులు ఉన్నారు.



గ్రంథాలయ ఉద్యమ ప్రముఖుల సేవలు స్ఫూర్తిదాయకం

కొడవలూరు, నవంబరు 16 ప్రభాతవార్త: 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కొడవలూరు శాఖా గ్రంథాలయంలో 'గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖుల సందేశాలు' అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. శాఖా గ్రంథాలయ లైబ్రేరియన్ కె. రాజేశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు సిగ్బతుల్లా, గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న ఓ పాఠకుడు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత విద్యార్థులతో గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమం సమాజంలో విద్యా, విజ్ఞాన వికాసానికి విశేషంగా దోహదపడిందన్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేసిన అయ్యంకి వెంకట రమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, పాతూరి నాగభూషణం వంటి మహనీయుల సేవలను గుర్తుచేశారు. వారి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.



గ్రంథాలయ ఉద్యమకారుల సేవలు చిరస్మరణీయం!

కొడవలూరు, నవంబరు 16 ప్రభాతవార్త: మండలంలోని యల్లాయపాలెం శాఖా గ్రంథా లయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. లైబ్రేరియన్ జె. సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గండవరపు భాస్కర్ రెడ్డి పాల్గొ న్నారు.ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమంలో విశేష కృషి చేసిన ప్రముఖులు అయ్యంకి వెంకటర మణయ్య, డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్, పోతూరి నాగభూషణం, ఐ.ఎన్.జి. వెంకటరమణయ్య తదితరుల సేవలను స్మరించుకున్నారు. గ్రంథాలయాల అభివృద్ధికి, ప్రజల్లో పఠనాసక్తిని పెంపొందిం చేందుకు వారు చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



వారి సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

విడవలూరు, నవంబరు 16 ప్రభాతవార్త: 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విడవలూరు శాఖా గ్రంథాలయంలో సోమవారం మూడో రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. శాఖా గ్రంథాలయ అధికారి నిరూప ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథాలయాల ఏర్పాటుకు విశేష కృషి చేసిన ఉద్యమ కారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి సేవలు భావితరాలకు స్ఫూర్తిదా యకమని పేర్కొన్నారు. పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందుతుందని,గ్రంథాలయాలను సద్విని యోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. వారోత్సవాల్లో గ్రామ ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు భాగ స్వాములై విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల సిబ్బంది వాణి, అక్షరా పాఠశాల సిబ్బంది వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.



క్రీడల్లో సత్తా చాటిన కళాశాల విద్యార్థులు!

కొడవలూరు, నవంబరు 16 ప్రభాతవార్త: మండలంలోని నార్త్ రాజుపాలెంలోని శశికాంత్ రెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్లస్టర్ ఆఫ్ బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్లో వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యా ర్థులకు విద్యతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సాహం అందిస్తున్నామని తెలిపారు. క్రీడలు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ విద్యార్థులు క్రీడల్లో మరింత రాణించేలా కళాశాల యాజమాన్యం ప్రోత్సహిస్తుందని వెల్లడించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులను చైర్మన్, ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, అధ్యాపక బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లకు 8 కేంద్రాలు

: ఎనిమిది కేంద్రాల పరిధిలో 24 గ్రామ పంచాయతీలు : ఎంపీడీవో వెంకటసుబ్బారావు

కొడవలూరు, నవంబరు 16 ప్రభాతవార్త: మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు ఎనిమిది కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో వెంకట సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎనిమిది కేంద్రాల పరిధిలో మొత్తం 24 గ్రామ పంచాయతీలు ఉన్నట్లు పేర్కొన్నారు.గండవరం కేంద్రం పరిధిలో గండవరం, కొత్తవంగల్లు, పెయ్యలపాలెం; కమ్మపాలెం కేంద్రం పరిధిలో కమ్మపాలెం, రేగడిచెలిక, నాయుడుపాలెం; కొడవలూరు కేంద్రం పరిధిలో కొడవలూరు, గుండలమ్మపాలెం, బసవాయపాలెం గ్రామ పంచాయతీలు ఉన్నాయి.అలాగే నార్త్ రాజుపాలెం కేంద్రం పరిధిలో నార్త్ రాజుపాలెం, గౌతమ్ నగర్, బొడ్డువారిపాలెం; రామన్నపాలెం కేంద్రం పరిధిలో రామన్నపాలెం, అలూరుపాడు, మానేగుంటపాడు; సౌత్ గండవరం కేంద్రం పరిధిలో పెమ్మారెడ్డిపాలెం, సౌత్ గండవరం, పాతవంగల్లు గ్రామ పంచాయతీలు ఉన్నాయి.తాళ్లమంచి కేంద్రం పరిధిలో తాళ్లమంచి, పద్మనాభసత్రం, దామెగుంట, వెంకన్నపురం; యల్లాయపాలెం కేంద్రం పరిధిలో యల్లాయపాలెం, మిక్కిలింపేట గ్రామ పంచాయతీలు ఉన్నాయని ఎంపీడీవో తెలిపారు. అభ్యర్థులు తమ గ్రామ పంచాయతీకి కేటాయించిన కేంద్రంలోనే నామినేషన్లు దాఖలు చేయాలని సూచించారు.



నేడే డయల్ యువర్ ఆర్టీసీ డిఎం

కావలి, నవంబర్16, ప్రభాతవార్త : నేటి ఉదయం 12 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీయస్ ఆర్టీసీ, కావలి డిపో మేనేజర్ డి.ఆదినారాయణ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ప్రజలు ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు 9959225643 నంబర్ కు ఫోన్ చేసి తెలపాలని, వీలైనన్ని సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. గత డయల్ యువర్ డిఎం కార్యక్రమాలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను దాదాపు అన్నింటిని పరిష్కరించామని తెలియజేశారు. కావున తమ డిపో పరిధిలోని కావలి, జలదంకి, కలిగిరి, బోగోలు, కొండాపురం, దగదర్తి ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



టీమ్ స్పిరిట్‌తో పనిచేయాలి



కోవూరు, నవంబం16 ప్రభాతవార్త :కోవూరు మండలంలోని అన్ని పంచాయతీల్లో డిసెంబర్ 2న జరగనున్న పంచాయతీ ఎన్నికలను ఒక టీమ్ స్పిరిట్‌తో సమిష్టిగా విజయవంతం చేసేలా స్టేజ్ -1, స్టేజ్-2 అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, జాయింట్ డైరెక్టర్ రమేష్ నాయక్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం స్టేజ్ -1, స్టేజ్-2 అధికారులకు గ్రామ పంచాయతీ ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేజ్-1 అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్లను నిశితంగా పరిశీలించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈసీ ఆదేశాల ప్రకారం అన్ని వసతులు ఉండేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. నామినేషన్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టేలా సంబంధిత ఎన్నికల అధికారులు తగు చొరవ తీసుకోవాలన్నారు. చిన్న చిన్న తేలికపాటి పొరపాట్లను సాకుగా చూపి నామినేషన్లు తిరస్కరించడం చేయరాదన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి వెంటనే నివృతి చేసుకోవాలన్నారు. ఇటీవల జరిగిన ఎంపీటీసీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించారని, అదేస్ఫూర్తిని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూడా నిర్వహించేలా చూడాలన్నారు. డీఎల్‌డీవో స్వరూప్‌కుమార్ మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసే వ్యక్తి ఆ పంచాయతీ పరిధిలో ఎక్కడైనా ఓటు ఉండవచ్చన్నారు. గుంపులుగుంపులుగా నామినేషన్ వేసే పద్ధతికి స్వస్తి చెప్పి ఒక క్రమ పద్ధతిలో షామియానా, కుర్చీలు ఏర్పాటు చేసి ప్రశాంతంగా నిర్వహించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించారని, ప్రస్తుత పంచాయతీ ఎన్నికల్లో కూడా అలాగే చేపట్టేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, స్టేజ్ -1, స్టేజ్-2 అధికారులు పాల్గొన్నారు.

ఎంజె మాణిక్యరావుకి ఘన నివాళులు

కావలి, నవంబర్16, ప్రభాతవార్త : అధ్యాపక ఉద్యమ నేత, ఎయిడెడ్ అధ్యాపక హక్కుల సేనా ని, మాజీ ఎమ్మెల్సీ ఎం.జె మాణిక్యరావు18 వ వర్ధంతి కార్యక్రమం స్థానిక జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో జవహర్ భారతి అధ్యాపక సంఘం ఘ నంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపక సంఘ అధ్యక్షులు డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి మాట్లాడారు ఏ ఎయిడెడ్ అధ్యాపకుని గుండె వేగంగా కొట్టుకున్నా, వెనుతిరిగి చూస్తే వారికి మాణిక్యరావు కనపడేవారు అని అన్నారు. వారు జీవితాంతం ఉద్యమస్ఫూర్తితోనే పనిచేశారని, సమాజ సేవ చేసిన వ్యక్తుల్ని తరాలు గుర్తుపెట్టుకుంటాయని తెలియ జేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ.ఎయిడెడ్ అధ్యాపకులకు యూజీసీ జీతభత్యాలు వర్తింపు,పెన్షన్ సదు పాయం, కరువు భత్యం వర్తింపు, ఎయిడ్ లేని కళాశాలలకు ఎయిడ్ వచ్చేలా కృషిచేసిన చేసిన మహానుభా వుడు మాణిక్యరావు అని తెలియజేశారు. జవహర్ భారతి డిగ్రీ కళాశాల మాజీ కరస్పాండెంట్ ఎం వెంకటే శ్వర్లు, స్వయం ఉపాధి కోర్సుల సంచాలకులు డాక్టర్ రాయి మాల్యాద్రి, అకడమిక్ డీన్ డాక్టర్ పి.సుబ్ర హ్మణ్యం నాయుడు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



విఎస్‌యూ ఫార్మసీ కళాశాలలో ఘనంగా జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

కావలి, నవంబర్16, ప్రభాతవార్త : కావలి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూ టికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్స వం, జాతీయ ఫార్మసీ వారోత్స వాలు -2026 ప్రారంభోత్స వ కార్యక్ర మం సోమవారం కళాశాలలో ఘనంగా నిర్వహి ంచడం జరిగింది. ప్రారంభోత్స వ కార్యక్రమంలో ముందుగా ఫార్మసీ విద్యార్థుల చే ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాస్‌రావు, డైరెక్టర్ డాక్టర్ వేములూరి శైలజ, ప్రిన్సిపాల్ నిత్యానందరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చిలుమూరి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా తిరుపతికి చెందిన మల్లాడి డ్రగ్స్ అండ్ ఫార్మా న్యుటికల్స్ జనరల్ మేనేజర్ డాక్టర్ ఏ.నారాయణ పాల్గొన్నారు. స్వస్థ భారత్ - యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ ను ఎదుర్కోవడం నవంబర్ 16 నుండి 21 వరకు నిర్వహించనున్న ఈ వారోత్స వాల్లో భాగంగా విద్యార్థులకు ఫార్మసీ రంగ ప్రాధాన్యత, ఔషధాల వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. నాణ్యమైన ఔషధాల తయారీ, సరైన ఔషధ వినియో గంపై ప్రజలకు అవగాహన కల్పించడం, యాంటీబయాటిక్స్‌ను వైద్యుల సూచనల మేరకే వినియోగించేలా ప్రోత్సహించడం నేటి సమాజంలో అత్యంత అవసరమని తెలిపారు. కళాశాల డైరక్టర్ డాక్టర్ వేమూరి శైలజ మాట్లాడుతూ ముఖ్యంగా యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రజారోగ్యానికి సవాలుగా మారుతున్న నేపథ్యంలో ఫార్మసీ విద్యార్థులు ఈ సమస్యపై అవగాహన పెంపొ ందించుకుని సమాజానికి సేవ చేయాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నిత్యానందన్, కళాశాల కార్యక్రమానికి సంబం ధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ఎన్నికల అక్షరాస్యత క్లబ్‌ల ఆధ్వర్యంలో వ్యాసరచన, క్విజ్ పోటీలు

గూడూరు, నవంబర్ 16, ప్రభాతవార్త: భా రత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థుల్లో ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాధాన్యత, బాధ్యతాయుతమైన ఓటింగ్‌పై చైత న్యం కల్పించేందుకు అసెంబ్లీ నియోజ కవర్గ స్థా యి ఎన్నికల అక్షరాస్యత క్లబ్‌ల ఆధ్వర్యంలో 2026 నవంబర్ 16వ తేదీన డిఆర్‌డబ్ల్యూ జూనియర్ కళాశాలలో వ్యాసరచన మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎన్ని కల ప్రక్రియ, భారత ప్రజాస్వామ్య వ్యవస్థ, ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికల్లో యువత పాత్ర, నైతిక ఓటింగ్ వంటి అంశాలపై పోటీలు నిర్వహించారు.విద్యార్థుల్లో ఎన్నికలపై అవగాహన పెంపొందించడంతో పాటు భవ

రెండో విడత పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ
రేపటి నుంచి సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు



కోట, నవంబర్ 16 ప్రభాతవార్త : రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కోట మండలంలోని రెండో విడత గ్రామ పంచాయతీ సాధారన ఎన్నికల నిర్వ హణకు అధికార ప్రకటన జారీ అయినట్లు ఎంపిడివో ఆర్.దిలీప్‌కుమార్ తెలి పారు.కోట మండలం లోని 21 గ్రామ పంచాయ తీలకు సంబంధించి బుధవారం నుంచి ఆయా నామినేషన్ కేంద్రాల్లో ఆయా గ్రామాల పరిధిలోని సర్పంచ్ అభ్యర్థులు, వార్డులకు పోటీ చేసే అభ్య ర్థులు నామినేషన్ల ఇవ్వవచ్చని ఎంపీడీఓ ఆర్. దిలీప్‌కుమార్ చెప్పారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు సంబంధించి 212 పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 29న పంచాయతీ ఎన్నికలు జరుగుతాయన్నారు.కోట మండలంలోని 21 పంచాయతీలకు సంబంధించి 11 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 18, 19, 20 తేదీల్లో నామినేషన్ల స్వీకరణ, 21న స్క్రూట్నీ,22న ఆర్డీఓకి అప్పీళ్లు, 23న ఎవరెవరు పోటీలో ఉంటారు జాబితా ప్రకటన, 24న అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునే వారు 3 గంటల్లోపు వచ్చి ఉపసంహరించుకోవచ్చని తెలిపారు. మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా,నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశా మని ,రాజకీయ పార్టీలు, అభ్యర్థులు,ఓటర్లు ఎన్నికల నియమావళిని పాటించి సహకరించాలని ఎంపిడివో ఆర్. దిలీప్‌కుమార్ పిలుపునిచ్చారు.

నందవరంలో ఘనంగా ఖాక్‌సార్ గంధమహోత్సవ వేడుకలు



మ్రిపాడు,నవంబరు16,ప్రభాతవార్త: మ్రిపాడు మండలంలోని నందవరం గ్రామంలో వెలసియున్న శ్రీహజరత్ సయ్యద్ ఖాక్‌సార్ అలీషా ఖాదరి గంధమహోత్సవం వేడుకలను సయ్యద్ మునీ మ్‌బాషా అండ్ బ్రదర్స్ సజ్జాదానషీన్ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆదివారం రాత్రి గంథాన్ని శ్రీహజరత్ సయ్యద్ మునీమ్‌బహా గృహం నుండి ఫకీర్లు జరుబులు నాతేకలాం నడుమ ఊరేగింపుగా సాగి తిరిగి దర్గా వద్దకు చేరుకొని బాబా వారి సమాధిపై గలేపులు పూల దుప్పట్లు , సుగంధ ద్రవ్యాలు సమర్పించి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులకు గంధప్రసాదాన్ని పంచిపెట్టారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఏఎస్‌పేట హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దర్గా ఇఒ షేక్ మొహమ్మద్ హుస్సేన్, దర్గా వంశస్తులు ఎస్.జి.ఎన్.ఫయాజ్ అహ్మద్, దర్గా అకౌంటెంట్ ఖాజా హుస్సేన్ , ఏఎస్‌పేట ఎంపిటిసి బిట్-1 ఎం.డి.షకీల్‌అహ్మద్ , రహమత్ నవాజ్, ఖలీల్, గులాం సందానిబాషా, పఠాన్ నదీమ్, షేక్ సుభాని, ఏఎస్‌పేట గ్రామస్తులు , నెల్లూరు, పడుగుపాడు, మునీమ్‌బాబా దర్గా పీఠాధిపతులు డాక్టర్ నాయబ్ రసూల్, ఖాక్‌సార్ శిష్యబృందం, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నాగినేనిగుంట సర్పంచ్ బరిలో మీరావలి
-సొంత ఊరి అభివృద్ధికి కంకణం



మ్రిపాడు,నవంబరు16,ప్రభాతవార్త: మ్రిపాడు మండలం నాగినేనిగుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో స్థానికుడు , నిరుపేద కుటుంబం నుండి ఎదిగిన మీరావలి నిలబడడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. తన సొంత గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో ఎన్నికల బరిలోకి దిగారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన మీరావలి చిన్నతనంలో ఎన్నో ఆర్థిక కష్టాలను ఎదుర్కొని ఉన్నత చదువులు పూర్తి చేశారు. తన కష్టంతో జీవితంలో ఒక స్థాయికి చేరుకున్నప్పటికీ పుట్టిన ఊరిని, గ్రామస్తులను ఆయన ఎన్నడూ మరువలేదు. ప్రాంతీయ సమస్యలపై పూర్తి అవగాహన పెంచుకున్నారు. ప్రస్తుతం జరుగబోయే పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసి నాగినేనిగుంటగ్రామ సర్పంచ్‌గా గెలిచి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామ రూపు రేఖలు మార్చాలని మీరావలి ఆశిస్తున్నారు. తనకు ఉన్న రాజకీయ పరిచయాలు, పరిపాలనా అనుభవంతో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి మౌళిక సదుపాయాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. గమ్యం ఎంత గొప్పదైనా ప్రయాణం మొదలైన గడపను ఎప్పటికీ మరువకూడదని, ప్రతి ఒక్కరూ తమ మూలాలను గుర్తించుకొని సమాజానికి తిరిగి ఎంతో కొంత అందించినప్పుడే నిజమైన విజయం సిద్ధిస్తుందన్నారు. ప్రజలకు సేవ చేయడానికి ఒక బాధ్యతమాత్రమే. మన ప్రయాణం ఎక్కడి నుండి మొదలైందో ఏ గడపల ఆశీస్సులతో ఈ స్థాయికి చేరుకన్నామో ఎప్పటికీ మరువకూడదన్నారు. చివరి వ్యక్తికి కూడా న్యాయం జరిగినప్పుడే మా గమ్యం పూర్తవుతుందని స్పష్టం చేశారు. నేను ఏ స్థాయికి ఎదిగినా నాకు జన్మనిచ్చి నన్నుతీర్చిదిద్దిన ఈ మట్టిని ఇక్కడి ప్రజల ఆప్యాయతను ఎప్పటికీ మరవిపోలేదు. నాసొంత ఊరి రుణం తీర్చుకున్నప్పుడే మనిషి విజయానికి సార్థకత లభిస్తుందన్నారు. ఎన్నికల్లో తమకు గ్రామస్తుల అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామంలోని పలువురు పెద్దలు,యువతను మీరావలి కోరారు. గ్రామ వికాసాన్ని కాంక్షిసూనత సాగుతున్న ఈ ఆలోచనల పట్ల స్థానిక పెద్దలు,యువత, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఆత్మకూరు మండలంలో 18నుంచి నామినేషన్ల స్వీకరణ

ఆత్మకూరు,నవంబరు16,ప్రభాతవార్త: ఆత్మకూరు మండలంలో సెకండ్ ఫేస్‌లో ఈనెల 18నుంచి 20వ వరకు నామినేషన్లను స్వీకరిస్తామని ఎంపిడిఒ ,ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రఫీఖాన్ తెలిపారు.మండలంలోని బట్టేపాడు స్వర్ణగ్రామ పరిధిలో అప్పారావుపాళెం, బట్టేపాడు పంచాయతీలకు సంబంధించిన నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. చెర్లో యడవల్లి గ్రామ స్వర్ణ గ్రామంలో చెర్లోయడ వల్లి, రావులకొల్లు, నారంపేట, నాగులపాడు గ్రామాల నామినేషన్లు స్టేజ్ వన్ రిటర్నింగ్ అధికారి స్వీకరిస్తా రన్నారు. మండల పరిషత్ అప్పరప్రైమరీ పాఠశాలలో బండారుపల్లి,దేవూరు, నువ్వురుపాడు పంచాయ తీలకు చెందిన నామినేషన్లను స్వీకరిస్తారని, కరటంపాడు స్వర్ణగ్రామంలో కరటంపాడు, ఆరవీడు, వెన్నవాడ, పడకండ్ల పంచాయతీల నామినేషన్లను స్వీకరిస్తారని, మురగళ్ళ స్వర్ణగ్రా మంలో మురగళ్ళ, కనుపూరుపల్లి, నల్లపురెడ్డిపల్లి, మహిమలూరు పంచాయతీల నామినేషన్లు మహిమ లూరు స్వర్ణ గ్రామంలో మహిమలూరు, రామస్వామిపల్లి, వాసిలి స్వర్ణగ్రామానికి సంబంధించిన నామినే షన్లు ఆత్మకూరు ఎంపిడిఒ కార్యాలయంలో బోయిల చిరువెళ్ళ, పమిడిపాడు, వాసిలి పంచాయతీలకు చెందిన వారు నామినేషన్లువేయాలన్నారు. నామినేషన్ల వేయదలచినవారు ఈ ఆవకాశాన్ని ఉపయో గించుకోవాలని ఆయన కోరారు.

పంచాయితీ ఎన్నికలపై శిక్షణా కార్యక్రమం



సీతారామపురం నవంబర్ 16 ప్రభాతవార్త: మండలంలో ఈనెల 18 వ తేది నుండి ప్రారంభం కానున్న పంచాయితీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు సంబం దించి సోమవారం పోలింగ్ సిబ్బందికి ఎంఒటిల ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహి ంచారు. ఎంపిడిఒ జె. చిన్నచిన్నా రావు ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో సచివాలయం సిబ్బందికి ఎన్నికల విధులు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పై అవగా హన కల్పించారు .ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతు మండలంలోని 14 పంచాయితీలకు గాను 5 నామినేషన్ల స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన మెటీరియల్‌ను ఇప్పటికే సంబ ందిత సచివాలయ అధికారులకు అంద చేసినట్లు పేర్కున్నారు. నామినేషన్ల ప్రక్రియకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని సిబ్బందికి తగిన శిక్షణ అందించి ఎన్నికల ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు . ఈ కార్యక్రమంలో తహసిల్దారు షేక్. ఫజిహా,ఎంఇఒ మస్తాన్ వలి, తదితరులు పాల్గొన్నారు.

దొంతాలిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్ - కార్డెన్ సెర్చ్
- సరైన పత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



నెల్లూరు క్రైమ్, నవంబర్ 16, ప్రభాతవార్త : పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నెల్లూరు రూ రల్ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. నెల్లూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ కె. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సోమవారం దొంతాలి గ్రామంలో ఫ్లాగ్ మార్చ్, కార్డెన్ సెర్చ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఎన్ని కల సమయంలో ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొ ందించడంతో పాటు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా సిఐ హెచ్చరించారు. గ్రామంలోని ప్రధాన వీధులతో పాటు అన్ని చోట్లా పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 15 మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకుని రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం సూచించిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు చెందినవారు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, ప్రజలు కూడా వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారాన్నే విశ్వసించాలని సూచించారు.గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు పోలీసులకు ప్రజలు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై సమాచారం అందించాలని అధికారులు కోరారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు గ్రామాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ పోలీసులు స్పష్టం చేశారు.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

నెల్లూరు క్రైమ్, నవంబర్ 16, ప్రభాతవార్త: నగరంలోని వేదాయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు స్థానిక బుజబుజ నెల్లూరు, శివాజీ కాలనీకి చెందిన రాజు (45) ఆటోనగర్‌లో మేస్త్రి పని చేస్తూ మద్యానికి బానిసై తరుచూ తాగి వచ్చి ఇంట్లో గొడవ పెడుతూ ఉండేవాడు. ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో కూడా మద్యం తాగి వచ్చి అసభ్యంగా తిట్టుతుండటంతో కుటుంబ సభ్యులు అతన్ని ఇంట్లో పెట్టి బయట తలుపు గడియ వేసి బయట కూర్చున్నారని, సుమారు 5.30 గంటలకు కుమారుడు నవీన్ తలుపు తీసి చూడగా సీలింగ్‌కు వేసి ఉన్న ఉయ్యాల తాడుకు రాజు ఉరి వేసుకుని కనిపించాడు. వెంటనే అతన్ని కిందకు దించి ఆసుపత్రికి తరలించగా వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారని, తమ కుటుంబంలో ఎవరిపైనా అనుమానం లేదని భార్య ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మహమ్మదాపురం హాస్టల్ విద్యార్థులకు దోమతెరలు పంపిణీ



పొదలకూరు, నవంబర్ 16, ప్రభాతవార్త : జిల్లా మలేరియా అధికారి సింహాచలం ఆదేశాల మేరకు మహమ్మదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యా ధికారి డాక్టర్ ఎం.నరసింహారావు ఆధ్వర్యంలో మహమ్మదాపురం గ్రామంలో బిసి 1, 2, ఎస్‌సి హాస్టల్స్ నందు విద్యార్థులకు దోమ తెరలు పంపిణీ చేసారు. తదుపరి వైద్యాధికారి మాటా ్లడుతూ దోమకాటు వల్ల మలేరియా, పైలేరియా, డెంగీ, చికెన్గున్యా, మొదడువాపు తదితర వ్యా ధులు వస్తాయని తెలిపారు. వాటి నుంచి రక్షణ పొందడానికి అందరూ దోమతెరలు వాడాలని తెలిపారు. ఇంటి లోపల, ఇంటి బయట పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. దోమ తెరలు వాడే విధానం గురించి అవగాహన కల్పించి ఆరోగ్యం పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ ఆంజనేయ వర్మ, పర్యవేక్షకులు శ్రీనివాసులు, ల్యాబ్ టెక్నీషియన్ ఎస్‌కె ముస్తఫా, ఆరోగ్య సహాయకులు పెంచలమ్మ, పెంచలయ్య, ఆశ కార్యకర్త సుజాత, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన బ్లడ్ బ్యాంక్ ప్రారంభం



నెల్లూరు, నవంబర్ 16, ప్రభాతవార్త - వైద్యం : నగరంలోని విఆర్‌ఏస్ సెంటర్ సింహపురి వైద్య సేవాస మితి ఆధ్వర్యంలో నడుస్తున్న జయభారత్ హాస్పిటల్ నందు సోమవారం నూతనంగా జయభారత్ హాస్పిటల్ బ్లడ్ సెంటర్‌ను డిప్యూటీ డిఎంహెచ్‌వో ఖాదర్ వల్లి ప్రారంభించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్పిటల్ యాజమాన్యం సేవా దృక్పథంతో అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తూ నగర జిల్లా ప్రజలకు నూతనంగా బ్లడ్ సెంటర్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. అమృత శ్రీనివాసం లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ భయ్యా శ్రీనివాసులు మాట్లాడుతూ బ్లడ్ సెంటర్ ఏర్పాటుకు తమ ట్రస్ట్ ఆర్థిక సహకారం అందించిందని తెలిపారు. వివిధ సేవా సంఘాలు వారు, స్వచ్ఛంద సంస్థల వారు, యువజన సంఘాల వారు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి తమకు సహకారం అందించాలని అన్నారు. ట్రస్ట్ కార్యదర్శి పచ్చి పులుసు శ్రీరాములు మాట్లాడుతూ బ్లడ్ సెంటర్ నర్వనుకో 5 ఖర్చు మాత్రమే తీసుకొని లాభా పేక్ష లేకుండా రక్తాన్ని పేదలకు అందిస్తామని తెలిపారు. సింహపురి వైద్య సేవాసమితి కోశాధికారి గుర్రం సుధాకర్ ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. తమ ట్రస్ట్ పేద ప్రజలకు గిరిజనులకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎంఈ రామానుజన్, ఆర్‌విఎస్ కృష్ణకుమార్, మంగళగిరి మోహన్ రావు, వై చెంచురామయ్య, జయభారత్ ఆస్పిటల్ జనరల్ మేనేజర్ గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో గురవయ్యకు మూడు పతకాలు



చేజర్ల, నవంబర్16, ప్రభాతవార్త :నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడి యంలో నవంబర్ 14, 15 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో చేజర్ల మండలం మాము దూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ విద్యా ఉపాధ్యా యుడు చిలకాల గురవయ్య అద్భుత ప్రతిభ కనబరిచారు. వివిధ క్రీడా విభా గాల్లో పాల్గొన్న ఆయన మూడు పతకాలను సాధించి సత్తా చాటారు. డిస్కస్ త్రోలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని స్వర్ణ పతకం సాధిం చగా, ట్రిపుల్ జంప్‌లో ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకాన్ని, 200 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానాన్ని సాధించి కాంస్య పతకాన్ని అందుకున్నారు. ఒకే ఛాంపియన్‌షిప్‌లో మూడు పతకాలు సాధించడం పట్ల పాఠశాల ప్రధానో పాధ్యాయులు, కే శివరామిరెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. గురవయ్యను అభినం దించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సాధించిన విజయంతో పాఠశాలతో పాటు మాముదూరు గ్రామానికి కూడా మంచి గుర్తింపు లభించిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. వయస్సుతో సంబంధం లేకుండా క్రీడలపై ఆసక్తి, నిరంతర సాధన ఉంటే అద్భుత విజయాలు సాధించవచ్చని గురవయ్య నిరూపించారని పలువురు ప్రశంసించారు.

ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌పై మరింత శిక్షణ అవసరం



కోవూరు, నవంబం16 ప్రభాతవార్త : కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలో ఐదు మండలాలకు సంబంధించిన మండల వ్యవసాయాధికారులు, గ్రామ వ్యవసాయాధికారులు ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌పై మరింత అవగాహన చేసుకోవాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అనిత అన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలో ఐదు మండలాలకు సంబంధించిన మండల వ్యవసాయాధికారులకు ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ యాప్ ద్వారా వాస్తవ సాగుదారులకు ఎరువులు అందేలా చేయడమే ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రతి రైతు ఈ యాప్‌ను తమ సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని తమకు నచ్చిన డీలర్‌ను ఎంపిక చేసుకుని తమ భూమి వివరాలు రైతులే స్వయంగా నమోదు చేసుకోవచ్చన్నారు. తద్వారా ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరిగేందుకు మరింత అవకాశం ఉందన్నారు. రైతులకు ఈ యాప్‌పై ఏమైనా సందేహాలు ఉంటే ఆయా గ్రామంలో ఉన్న మండల వ్యవసాయాధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు. ఇటువంటి డిజిటల్ విధానం ద్వారా వాస్తవ సాగుదారులకు ప్రభుత్వ సబ్సిడీ అందేందుకు వీలవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల మండల వ్యవసాయాధికారులు టి. రజని, ఎస్. విజయలక్ష్మి, ఎం. సురేంద్రరెడ్డి, శశిధర్, సీహెచ్ఎస్ లక్ష్మి ఉన్నారు.

వ్యాస రచన పోటీల్లో లుంబిని పాఠశాల విద్యార్థినుల ప్రతిభ



చేజర్ల, నవంబర్16, ప్రభాతవార్త : నెల్లూరు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు, ఎన్నికల అక్షరాస్యత క్లబ్‌ల ఆధ్వర్యంలో ఆత్మ కూరు నియోజకవర్గ స్థాయిలో సోమవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో లుంబిని పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన ఎస్.మధుమిత, జి.ప్రణవి ఆరాధ్య విజేతలుగా నిలిచి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ చాటుకుని జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థినులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. విద్యార్థినుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను కూడా ప్రశంసించింది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించింది.

అక్కడ ఓడినా.. ఇక్కడ తేల్చుకుంటాం..

కోట, నవంబర్16, ప్రభాతవార్త : పంచాయతీ ఎన్నికలు జరుగునుండడంతో పల్లెల్లో రాజకీయాల్లో వేడెక్కా యి. ఇప్పటికి సర్పంచ్‌గా పోటీకి సిద్ధమవుతున్న వారితో పాటు ఇటీవల పరిషత్ ఎన్నికల్లో ఓటమి చవిచూ సిన వారు మరో సారి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు. సిద్ధవరం, కొత్తపట్నం, కొక్కుపాడు సెగ్మెంటలలో 70 ఓట్ల లోపు వ్యత్యాసంతో ఓడిన అభ్యర్థులు ఎక్కువ మంది ఉన్నారు. పరిషత్ ఎన్నికలు ముగిసిన వెంటనే పంచాయతీ ఎన్నికలు రావడంతో మరో సారి పోటీకి సిద్ధమవుతున్నారు. తక్కువ ఓట్లతో ఓడినందున తమపై సానుభూతి ఉంటుందని, పంచాయతీ పోరులో సానుకూల ఫలితాలు ఉంటాయని పలువురు సర్పంచ్ అభ్యర్థులు అభిప్రాయపడుతున్నారు. కొత్తపట్నం పంచాయతీలో వైసీపీ అభ్యర్థి ఉప్పల ప్రభాకర్, టీడీపీ మద్దతు దారుడు చల్లా సురేష్ పోటీ చేయనున్నారు. అక్కడ పోటీ ఇరు పార్టీల మధ్య హోరాహోరీగా జరగనుంది. అదే విధంగా నెల్లూరుపల్లికొత్తపాలెం, జరుగుమల్లి, చిట్టేడు పంచాయతీల్లో కూడా పోటీ రసవత్తరంగా జరగనుంది.

రేపటి నుంచి సర్పంచ్ అభ్యర్థులకు నామినేషన్లు

కోట, నవంబర్ 16 ప్రభాతవార్త కోట మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు సంబంధించి బుధవారం నుంచి ఆయా నామినేషన్ కేంద్రాల్లో ఆయా గ్రామాల పరిధిలోని సర్పంచ్ అభ్యర్థులు, వార్డులకు పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ల ఇవ్వవచ్చని ఎంపీడీఓ ఆర్.దిలీప్‌కుమార్ చెప్పారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు సంబంధించి 212 పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 29న పంచాయతీ ఎన్నికలు జరుగుతాయన్నారు. కోట మండలంలోని 21 పంచాయతీలకు సంబంధించి 11 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 18,19,20 తేదీల్లో నామినేషన్ల స్వీకరణ, 21న స్క్రూట్నీ, 22న ఆర్డీఓకి అప్పీళ్లు, 23న ఎవరెవరు పోటీలో ఉంటారు జాబితా ప్రకటన, 24న అభ్య ర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునే వారు 3 గంటల్లోపు వచ్చి ఉపసంహరించుకోవచ్చని తెలిపారు.

సర్పంచ్ అభ్యర్థిగా ఆనంగి నామినేషన్



వింజమూరు, నవంబర్16, ప్రభాతవార్త : వింజమూరు మేజర్ గ్రామ పంచాయతీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా ఆనంగి కృష్ణయ్య సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో తన నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎంపీపీ గణపం బాలకృష్ణారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, ఇతర నేతలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్లి తన నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆనంగి కృష్ణయ్య మాట్లాడుతూ.. వింజమూరు గ్రామాభివృద్ధే తన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యం మెరుగుపరచడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడటం తన ప్రధాన ప్రాధాన్యతని పేర్కొన్నారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఆనంగి కృష్ణయ్య గ్రామంలో అందరికి సుపరి చితుడు, సేవాభావం కలిగిన నాయకుడని, ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. నామినేషన్ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వింజమూరు మండలంలో నామినేషన్ల జోరు



వింజమూరు, నవంబర్16, ప్రభాతవార్త : వింజ మూరు మండలంలోని 12 గ్రామ పంచాయతీల పరిధిలో ఎన్నికల నామినేషన్ల జోరుగా సాగుతు న్నాయి. తొలి రోజు ఆదివారం సర్పంచ్ అభ్య ర్థులుగా ఐదు మంది వార్డు సభ్యులుగా 16మంది నామినేషన్ల దాఖలు చేయగా సోమవారం రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 51మంది వార్డు సభ్యుల స్థానాలకు 190 మంది నామినేషన్ల దాఖలు చేశారు. సోమవారం నాటికి 56మంది సర్పంచ్ అభ్యర్థులుగా 206 మంది వార్డు సభ్యులుగా నామినేషన్ల దాఖలు చేసినట్టు ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి తెలిపారు. చాకలకొండ సర్పంచ్ అభ్యర్థులకు ఐదుగురు వార్డు మెంబర్లుగా 13 మంది జనార్ధనపురం సర్పంచ్ అభ్యర్థులుగా నలుగురు వార్డు మెంబర్లుగా నలుగురు కాటేపల్లి సర్పంచ్ అభ్యర్థులుగా 6 మంది, వార్డు మెంబర్లగా 19 మంది, రావిపాడు పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా ఇద్దరూ, వార్డు మెంబర్లుగా పదిమంది, వింజమూరు సర్పంచ్ అభ్యర్థులుగా ఆరుగురు, వార్డు మెంబర్లుగా 47 మంది, బుక్కాపురం సర్పంచ్ అభ్యర్థులకు ఇద్దరు, వార్డు మెంబర్లుగా పదిమంది, ఏ కిస్తీపురం కిస్తీపురం సర్పంచ్ అభ్యర్థులుగా ఆరుగురు, వార్డు మెంబర్లుగా 19 మంది, గుండె మడకల సర్పంచ్ అభ్యర్థులుగా ముగ్గురు, వార్డు మెంబర్లుగా ఏడు మంది, శంఖవరం సర్పంచ్ అభ్యర్థులుగా ఎనిమిది మంది, వార్డు మెంబర్లుగా తొమ్మిది మంది, నల్లగొండలో సర్పంచ్ అభ్యర్థులుగా ఐదు మంది, వార్డు మెంబర్లుగా 27 మంది, ఊటుకూరు సర్పంచ్ అభ్యర్థులుగా నలుగురు, వార్డు మెంబర్లుగా 25 మంది, నందిగుంట సర్పంచ్ అభ్యర్థులుగా ఐదు మంది, వార్డు సభ్యులుగా 16 మంది, నామినేష

కూటమి ,వైకాపా మద్దతుదారుల ఏక గ్రీవాలు ?



కోట,నవంబరు 16 ప్రభాతవార్త కోట మండలంలోని కొక్కుపాడు, కేశవరం, తదితర గ్రామాల్లో తెదేపా,వైకాపా మద్దదారుల మధ్య కుదిరిన ఒప్పందంత ఏకగ్రీవం చేసే యోజనలో ఉన్నారు. పంచా యతీపోరులో అభ్యర్థుల వేట ఒక వైపు. .ఏక గ్రీవాలకు ప్రయత్నాలు మరో వైపు జో రుగా సాగుతున్నాయి. రెండవ విడత ఎ న్నికలు జరిగే కోట మండలంలో 21 గ్రామ పంచాయతీలకు పలుచోట్ల తెరవెనుక వ్యవ హరాలు, కూటమి,వైకాపా శ్రేణులు మంత నాలు కొనసాగుతున్నాయి. ప్రాదేశిక



ఎన్నికల ఫలితాల్లో మండలంలోని 16 ఎంపీటీసీల స్థానాలు గాను కూటమికి అనుకూలంగా 11 స్థానాలు వచ్చాయి. వైకాపాకు 5 స్థానాలు వచ్చాయి. దీంతో ఎంపీటీసీలు గెలిచిన గ్రామాల్లో ఇరు పార్టీలు అభ్య ర్థులు నిలబడేందుకు కూడా ఆసక్తి చూపించడంలేదు. అక్కడ డబ్బులు లక్షాల్లో ఖర్చు చేసిన ఫలితాలు అను కూలంగా వచ్చే వీలులేదని పలువురు భావిస్తున్నారు. దీంతో రెండు పార్టీల్లో ఒప్పందులు..రాజీ, చేసుకంటే డబ్బులను మిగుల్చుకోవడంతో పాటు కొన్ని వార్డులుతో పాటు ఉపసర్పంచ్ పదవులను దక్కిం చుకోవచ్చాని కూటమి,వైకాపా నాయకులు భావిస్తున్నారు.కోటలో మూడు ఎంపిటీసీలకు కూట మి అభ్యర్థులకు మంచి మెజారీటి రావడంతో వైకాపా మద్దతుతో నిలిచేందుకు అభ్యర్థులు వెనుకంజు వేస్తు న్నారని సమాచారం.కేశవరంలో రెండు పార్టీలు మద్దతుతో 1500 ఓట్లు మోజారీటి రావడంతో అక్కడ కూటమినాయకులు ఆలోచినలో పడ్డట్లు సమాచారం.ఆ ప్రాంతంలో ప్రతిపక్షంకు బలమైన ఓటు బ్యాం క్ ఉందని రాజకీయ వర్గాలు పెర్కొటున్నాయి. దీంతో అక్కడ కూటమి నాయకులు కూడా ఏకగ్రీవ ధిశగా అడుగులు వేస్తున్నారని తెలిసింది. కావలంటే సర్పంచ్ పదవిని ప్రతి పక్షానికి ఇస్తామని తమకు ఉప సర్పంచ్‌తో పాటువార్డలన్నీ ఇవ్వాలని అక్కడ కూటమినాయకులతో ప్రతిపాధనాలు పెట్టినట్లు సమాచా రం. దీంతో ప్రతిపక్షం తమకు సగం వార్డులు ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం.

ఏకగ్రీవం దిశగా పంచాయతీలు- కొలిక్కిరాని చర్చలు

కోట, నవంబర్ 16 ప్రభాతవార్త మండలంలోని కొక్కుపాడు, కేశవరం, జరుగుమల్లి, గూడలి, మద్దాలి, తదితర గ్రామాల్లోని సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు రెండు పార్టీల్లోనూ చర్చలు ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే అధికార పార్టీ వారు, అధికారంలో తాము ఉండటం వలన గ్రామాలను మరింత అభివృద్ధి చేయాలంటే తమకు ఈ సారి ఏకగ్రీవంగా సర్పంచ్‌లుగా అవకాశం ఇవ్వాలంటూ ప్రతిపక్ష పార్టీ నాయకులతో చర్చలు సాగిస్తున్నారు. అయితే తమకే ఆ పదవులు ఇవ్వాలంటూ ప్రతిపక్ష పార్టీ నాయ కులుకూడా గట్టిగా అధికార పార్టీ నాయకులను కోరుతున్నారు. ఈ నేపథ్యంలో సర్దుబాటు కాకపో వడం తో చర్చలను వాయిదాలు వేస్తున్నారు. నామినేషాన్లు వేసిన అనంతరం ఈ నెల 24లోపు ఆలో చించు కుని తుది నిర్ణయం ప్రకటిస్తామని ఆయా గ్రామ నాయకులు చెప్తున్నారు. ఇటీవల జరిగిన ఎం పీటీసీ ఎన్నికల్లో ప్రజలు కూడా తమవైపే ఉన్నారని ప్రతిపక్ష నాయకులు అధికార పార్టీ నాయకులతో గట్టిగానే వాదిస్తున్నారు.

అట్టహాసంగా వింజమూరు టీడీపీ సర్పంచ్ అభ్యర్థి నామినేషన్

- ర్యాలీలో పాల్గొని శ్రేణుల్లో జోష్ నింపిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి





వింజమూరు, నవంబర్16, ప్రభాతవార్త వింజమూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి తెలు గుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి ముంతా కరీమా నామినేషన్ కార్యక్రమం సోమవారం అత్యంత కోలా హలంగా, అట్టహాసంగా జరిగింది. పార్టీ శ్రేణులు,అభిమానులు పెద్దఎత్తున తరలి రావడంతో విజ మూరు పట్టణం పసుపు మయంగా మారింది. నామినేషన్ దాఖలకు ముందుగా అభ్యర్థి ముంత కరీమా స్థానిక శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, కంభం అనసూయమ్మ, స్థానిక ముఖ్య నేతలతో కలిసి వందలాది మంది మహిళలు, టీడీపీ కార్యకర్తలతో ఆలయం నుండి పంచాయతీ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా బయలుదేరారు.భారీ ర్యాలీగా వస్తున్న టీడీపీ శ్రేణులతో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కలిసి నడవ డంతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా బాణాసంచా పేలుళ్లు, డప్పు వాయి ద్యాలు, తప్పెట్ల తాళాలు, పార్టీ జెండాలతో పట్టణంలో పండుగ వాతావరణం కనిపించింది. అనంతరం పంచాయతీ కార్యాలయానికి చేరుకున్న ముంత కరీమా, ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్వో)కి తన నామి నేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వింజమూరు సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, ప్రజలంతా తనను ఆశీర్వదించి గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, సొసైటీ అధ్యక్షులు చల్ల వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ సొసైటీ అధ్యక్షులు జూపల్లి రాజారావు, సొసైటీ డైరెక్టర్ కోడూరు నాగిరెడ్డి, పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, మాజీ ఎంపీపీ ఇనగ నూరి మోహన్‌రెడ్డి, గణపం సుదర్శన్, వనిపెంట సుబ్బారెడ్డి, మంచాల శ్రీనివాస్‌నాయుడు, మాజీ ఎం పీటీసీ గురజాల వెంకటరమణనాయుడు, ముంతా శ్రీనివాసులు యాదవ్, మునగంటి తిరుపతి చారి, దేగ మధుయాదవ్,అరికొండ శ్రీనివాసులుతదితరులతోపాటు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచిలకు అధికమైన లెబల్స్ బెడద



కలిగిరి, నవంబర్16, ప్రభాతవార్త; 5సంవ త్సరాలకు ఒకసారి వచ్చే పంచాయితీ ఎన్ని కలు హాట్‌హాట్‌గా ఉంటాయి. ఎవరు గెల వాలన్నా బలమన్నాఎక్కు ఉండాలి.బందు త్వమన్నా ఎక్కుఉండాలి.ఇవ రెండూ ఉన్నా పక్కలో బలెలా ఒకే పార్టీలో పోటీలేకుండా చూసుకోవాలి. కానీ నిన్నా మొన్నటివరకూ ఒకే పార్టీలో ఉన్నవారు, ఒకే వర్గంలో ఉన్న వారు,అన్నదమ్ములు, దగ్గరబందువులు సైతంపంచాయితీ ఎన్నికల్లో అనుకూల శతృవులుగామారుతున్నారు. ఒకే గ్రామంలో ఓట్లుతో పనిలేకుండా సర్పంచిలకు అధికమంది పోటీలకు ముందుకు వస్తున్నారు. కొందరైతే సర్పంచిలకు వేలంపాటకు శిద్దమవులుండగా, మరికొందరుమాత్రం మేమూ పోటీచేసేదే.తగ్గేదేలా!అంటూనామినేషన్లు పోటా పోటాగా వేస్తున్నారు. పోటీలు లేకుండా బుజ్జగింపులు జరుగుతున్నా తగ్గేదేలా అంటూ బీష్మించుకుంటు న్నారు. ఈపోటీ ప్రతిపక్ష పార్టీకన్నా, అధికార పక్షానికే అదికంగా ఉండి నాయకులకు తలనొప్పిగా మారుతున్నాయి.అదికార పార్టీ ఏమో అన్ని సర్పంచిల పదవులు మనకాతాలోకి రావాలంటూ గ్రామ స్తాయి నాయకులకు హితబోద చేస్తున్నా, ప్రస్తుతం గ్రామ స్తాయి నాయకుల మాటలు వినే పరిస్తితిలో ప్రజలు లేరనే చెప్పాలి. విత్‌డ్రా లకు సమయమున్నా నాయకుల మాటలు విని వైతొలిగేదెవరో, బరిలో ఉండేదెవరో వేచి చూడా లి.ఈ రెబల్స్ పోటీలవల్ల బరిలో ఉండేవారికి దిక్కుతోచన పరిస్తితి ఏర్పడింది.

నాగయగుంట సర్పంచ్ అభ్యర్థిని ప్రకటించిన ప్రసన్నకుమార్‌రెడ్డి



బుచ్చి నవంబర్ 16 ప్రభాతవార్త బు చ్చిరెడ్డిపాళెం మండలంలోని నాగాయ గుంట గ్రామానికి కి సంబంధించి వైఎ స్ఆర్‌సిపి తరపున సర్పంచ్ అభ్యర్థిగా వడ్డీ నిర్మలమ్మను మాజీ మంత్రి నల్ల పరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రకటించారు. ఈకార్యక్రమంలో కోవూరు నియోజకర్గం పరిశీలకులు కొండూరు అనీల్ బాబు, మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీ ష్‌రెడ్డి, వైసిపి నాయకులు స్వర్ణాసుధాకర్‌బాబు, వడ్డి కృష్ణ మూర్తి, వడ్డి మాల్యాద్రి, పర్రి శ్రీనివాసులు, కోరబత్తిన సుధాకర్‌రావు, బ త్తల వెంకటేశ్వర్లు, బత్తల ము నీంద్ర, బెల్లంకోండ భువనేశ్వరీ, వడ్డి సీతారామమ్మ, నాగాయుం ట,కొండూరుపాళెం గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులపై ఎంపీడీవో పరిశీలన



కోవూరు, నవంబం16 ప్రభాతవార్త : కోవూరు మం డలం చెర్లోపాలెం , మోడే గుంట గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమ వారం ఎంపీడీవో శ్రీనివాసులు ఆకస్మిక పరిశీలన చేపట్టారు. ఎలక్షన్ కమిషన్ ఆ దేశాల ప్ర కారం అన్ని వసతులు పోలింగ్ కేంద్రాల్లో ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పంచా య తీ కార్యదర్శి హేమలత, తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ని కలిసిన ప్రవల్లిక విల్సన్



బుచ్చి నవంబర్ 16 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం ఐదోవ వార్డు కౌన్సిలర్ కోటపూరి ప్రవల్లిక,భర్త విల్స న్‌తో కలిసి కమిషనర్ చిన్నబాబును కలిశారు. కమి షనర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల మాల వేసి సత్కరించారు .ఈ సందర్భంగా 5 వవార్డు అభివృద్ధికి సహకారం అందించాలని వారు కోరారు. అ లాగే 5వవార్డులో వాళ్ళు ఎదుర్కుంటున్నసమస్య లను గురించి కూడా కమిషనర్ దృష్టికి తీసుకొని వెళ్ళారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ తప్పకుండా వార్డులో ప్రజలు సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.

నేలనూతల శ్రీధర్‌కి సన్మానం



బుచ్చి నవంబర్ 16 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్ కరస్పాండెంట్, అపస్మా జిల్లా నా యకులు, సమరసతా వేదిక జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధ ర్‌ని హైదరాబాద్‌లో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా రిటైర్డ్ ఎజిఎం మహర్షిసాగర్ శాలువా కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట అపస్మానాయకులున్నారు.

ఎన్‌బీకేఆర్ ఐఎస్‌టీలో ప్రాంగణ ఎంపికలు



కోట, నవంబర్16, ప్రభాతవార్త కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం బెంగుళూరుకు చెందిన ఎంకోర్ కంపెనీ ఫైనలియర్ చదువుతున్న ఎలక్ట్రికల్ విద్యార్థులకు ప్రాంగణ ఎంపిక నిర్వహించింది. ఈ ఎంపికలకు మొత్తం 56మంది విద్యార్థులు హాజరు కాగా వా రిలో మొదటి రౌండ్‌లో రాత పరీక్షలలో 24మంది ఎంపికయ్యారు. రెండో రౌండ్‌లో వర్చువల్ టెక్నీకల్ హెచ్‌ఆర్ ఇంటర్వ్యూలో 13మంది ఉత్తీర్ణులయ్యారు. కంపెనీ హెచ్‌ఆర్ ప్రవీణ్ కుమార్ కళాశాలకు విచ్చే శారు. విద్యార్థులకు రాబోవు జనవరి ఇంటర్న్‌షిప్ ఆఖరి సంవత్సరం పూర్తయిన తరువాత ఉద్యోగ ఉత్త ర్వులను ఇస్తారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శ్రీనివాసులు తెలిపారు. ఆ మేరకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ప్రాంగణ ఎంపిక అధికారి డాక్టర్ కిషన్‌ధర్ అభినందించారు.

గ్రంధాలయాలు విజ్ఞాన నిలయాలు : ఫిజికల్ డైరక్టర్ ప్రభాకర్‌రెడ్డి



వింజమూరు, నవంబర్16, ప్రభాతవార్త జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం విజమూరులోని శాఖా గ్రంధాలయంలో వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరక్టర్ ప్రభాకర్‌రెడ్డి, గ్రంధాలయ ఉద్యమ ప్రముఖులు డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, పాటూరి నాగభూషణం, డాక్టర్ అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం అక్కడికి విచ్చేసిన పాఠకులను, విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గ్రంథాలయాలు నిజమైన విజ్ఞాన నిలయాలని ఆయన అభి వర్ణించారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రతిరోజూ గ్రంథాలయాన్ని సందర్శించి, పుస్తక పఠనాన్ని ఒక అల వాటుగా మార్చుకోవడం ద్వారా తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని సూచించారు. గ్రంథాలయాలలో పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలతో పాటు విజ్ఞాన, వినోద, ఆధ్యాత్మిక, కథల పుస్తకాలు, అలాగే ది న,వార, పక్ష, మాస పత్రికలు ఎన్నో అందు బాటులో ఉంటాయని ఆయన వివరించారు. కాబట్టి విద్యా ర్థు లు, యువత, ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జ్యోతి కొండయ్య, సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోవూరు మండల ప్రత్యేకాధికారిగా రమేష్ నాయక్



కోవూరు, నవంబం16 ప్రభాతవార్త :కోవూరు మండ లంలో త్వరలో నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ రమేష్ నాయక్‌ను మండల ప్రత్యేకాధికారిగా జిల్లా కల క్టర్ నియమించారు. ఈ మేరకు సోమవారం ఆయన బాధ్యతలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వ హణపై డీఎల్‌డీవో స్వరూప్‌కుమార్, ఎంపీడీవో శ్రీని వాసులుతో ప్రత్యేకంగా సమీక్షించారు.

జనసేన పార్టీలో చేరిన 15 కుటుంబాలు

- పార్టీలోకి ఆహ్వానించిన మన్నెమాల సుకుమార్‌రెడ్డి



కావలి, నవంబర్16, ప్రభాతవార్త కా వలి పట్టణంలోని 8వ వార్డు జనసేన నాయకులు కందిశెట్టి రాఘవేంద్ర ఆధ్వ ర్యంలో వైసిపి సీనియర్ నాయకురాలు రమాదేవి, నాగ రా జు, ప్రసాద్ లతో పాటు సుమారు 15 మం ది యువత సోమవారం జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు మన్నె మాల సుకుమార్‌రెడ్డి, సమ్మను వెంకటను బ్బయ్యలు జనసేన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సమన్వయకర్తలు మాట్లాడుతూ.. జనసేన పార్టీ సిద్ధాంతాలు, అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కావలి నియోజకవర్గంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. మున్సిపాలిటీ, పంచాయతీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. స్థానిక జనసేన నాయ కులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఫోస్టీ ఇంటర్నేషనల్ స్కూల్ శుభ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వీపీఆర్ దంపతులు

- విద్యాలయం శుభ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
- నాణ్యమైన విద్యతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించాలని ఆకాంక్ష
- కేవీ రత్నం మాస్టారు విద్యా సేవల వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపు



ముత్తుకూరు, నవంబర్ 16, ప్రభాతవార్త ముత్తుకూరు మండలం పిడతా పోలూరులో నూతనంగా ఏర్పాటు చేసిన ఫోస్టీ ఇంటర్నే షనల్ స్కూల్ విద్యాలయ శుభ ప్రవేశ కా ర్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసనస భ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు సోమవారం పాల్గొన్నారు. విద్యారంగంలో విశేష సేవలు అందించిన కేవీ రత్నం మాస్టారు వారసులు ఏర్పాటు చేసిన ఈ పాఠశాల కార్యక్రమానికి హాజరైన వీపీఆర్ దంపతులు యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. వీపీఆర్ దంపతులు మా ట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉజ్వల భవిష్యత్తును అందించే లక్ష్యంతో ఫోస్టీ ఇం టర్నే షనల్ స్కూల్ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నెల్లూరు విద్యారంగంలో ఈ పాఠశాల నూతన ప్రమా ణాలను నెలకొల్పాలని ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ కృష్ణ కిషోర్ కుమార్తె రోషిణి, అంబికా ఈశ్వర్ దంపతులు ఈ విద్యా సంస్థను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని, కేవీ రత్నం మాస్టారు విద్యారం గంలో అందించిన సేవలు, నెలకొల్పిన విలువల వారసత్వాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.

అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ఎన్నికల అక్షరాస్యత క్లబ్‌ల ఆధ్వర్యంలో వ్యాసరచన క్విజ్ పోటీలు




బుచ్చి నవంబర్ 16 ప్రభా తవార్త భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ప్రజ ల్లో ముఖ్యంగా విద్యార్థులలో ఎన్ని కల ప్రక్రి యపై అవగాహన పెం పొందించడంతో పాటు ప్రజాస్వా మ్య విలువలు, ఓటు హక్కు ప్రాధాన్యత ,భాధ్యతాయుతమైన ఓటింగ్‌పై చైతన్యం కల్పించేందుకు కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి ఎన్నికల అక్షరాస్యత క్లబ్‌ల ఎలక్ట్రాల్ లిట్రసీ క్లబ్ ఆధ్వర్యంలో 2026 నవంబర్ 16 వ తేదిన బుచ్చిరెడ్డి పాళెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాసరచన మరియు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో గల ఉన్నత పాఠశాలల విద్యార్థిని, వి ద్యార్థులు ఉత్సహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఎన్నికల ప్రక్రియ భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ఓటు హక్కు ప్రాముఖ్యత, ఎన్నికలలో యువత పాత్ర,నైతిక ఓటింగ్ వంటి అంశాలపై పోటీలు నిర్వహించారు. విద్యార్థులలో ఎన్నికలపై అవగాహన పెంపొందించడంతోపాటు భవిష్యత్తులోభాధ్యతా యుతమైన ఓటర్లుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాఘవ య్య,మండల ఎంఇఒ ,అధ్యాపకులను, విద్యార్థులను అభినందించారు.

గుర్రం దంపతులను సత్కరించిన సచివాలయ సిబ్బంది



నెల్లూరు, నవంబర్ 16, ప్రభాత వార్త-విద్య ఇటీవల నిర్వహించిన నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎ న్ని కల్లో 15 డివిజన్ కూటమి కా ర్పొరేటర్ అభ్యర్థిగా బ రిలోకి దిగి విజయం సాధించిన గుర్రం కేజీయా కుమారి ఆమె భర్తజనసేన నేత గు ర్రం కిషోర్ బాబులను స్థానిక సచి వాలయ సిబ్బంది మంగళవారం వా రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు .ఈ సందర్భంగా సిబ్బంది గుర్రం దంపతులను శాలు వాలు కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. గుర్రం దంపతులు మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసంశక్తివంచన లేకుండా కృషిచేస్తామన్నారు. డివిజన్లో సమస్య లేదన్న ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సచివాలయ సిబ్బంది సమస్యలను కూడా పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం కిరణ్ , మల్లి , మహేంద్ర , సురేఖ , డివిజన్ నాయకులు పాల్గొన్నారు

గణేష్ స్వీట్స్‌ను ప్రారంభించిన కార్పొరేటర్లు



నెల్లూరు , నవంబరు 16 ప్రభాతవార్త

విద్య నగరంలోని స్థానిక నారాయణ హాస్పిటల్ సెంటర్ , వడ్డీ పాలెంలో నూ తనంగా ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ స్వీ ట్స్ అండ్ బేకరీ షోరూమ్ కార్పొరేటర్లు దాట్ల చక్రవర్తన్ రెడ్డి, గుర్రం కేజీయా కుమారి లు సోమవారం ప్రారంభిం చా రు. ఈ సందర్భంగా వారు మాట్లా డు తూ నాణ్యమైన నేతి మిఠాయిలను విని యోగదారులకు అందించి మంచి పేరు సంపాదించుకున్న నిర్వహకులు పెనుమల్లి రాజశేఖర్,అట్ల ప్రసాద్ రెడ్డిలు నూతన బ్రాంచ్‌ను వడ్డీపాలెంలో ప్రారంభించడం సంతో షక రమన్నారు . రానున్న రోజుల్లో మ రింత అభివృద్ధి చెంది మరిన్ని శాఖలు ప్రారంభించాలని వారు కోరారు. జనసేన నాయకులు గుర్రం కిషోర్ బాబు, ఉయ్యాల శ్రీనివాసులు, విజయ్ కుమార్, స్థానిక కార్పొరేటర్ చందు ప్రియ, చిరంజీవియువత నేతలు తదితరులు పాల్గొన్నారు .

ప్రజాస్వామ్య పల్లెల్లో.. ధన స్వామ్యపు నీడలు!

: తెరవెనుక రూపుదిద్దుకుంటున్న చీకటి ఒప్పందాలు
: లక్షలు ఖర్చు పెట్టి పదవి దక్కించుకునే వారిపైనే గ్రామ భవిష్యత్తు
: ప్రభుత్వ ప్రోత్సాహకాల ఆశ చూపుతున్నా.. చివరికి బలైపోతున్న గ్రామాలు



కొడవలూరు, విడవలూరు, నవంబర్ 16 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీ ఎన్ని క లంటే ప్రజాస్వామ్య సౌధానికి తొలిమె ట్టు. గ్రామ స్థాయిలోనే ప్రజలు తమకు నచ్చిన నాయకులను ఎన్నుకునే స్వేచ్ఛరాజ్యాంగం కల్పించింది. కానీ, కాలక్రమేణా ఈ ఎన్ని కల స్వరూపం మారుతోంది. గ్రామాల్లో వర్గపోరు, కక్షలు తగ్గాలనే సదుద్దే శంతో ప్రభుత్వం ఏకగ్రీవ పంచాయతీలకు భారీగా నగదు ప్రోత్సా హకాలను (ఇన్సెంటివ్స్) ప్రకటిస్తుంటే.. కొంద రు అభ్యర్థులు దానిని అడ్డం పెట్టుకుని సరికొత్త వ్యాపారానికి తెరలేపుతున్నారు. దీనివల్ల పైకి గ్రామం ప్రశాంతంగా కనిపిస్తున్నా, లోలోపల ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతోంది.

ఎన్నికల బరిలో మూడో కన్ను..తెరవెనుక రాజకీయం! సాధారణంగా గ్రామాల్లో ఇద్దరు బలమైన అభ్య ర్థుల మధ్య తీవ్ర పోటీ ఉంటుంది. ప్రచారాలు, హామీలతో వాతావరణం వేడెక్కుతుంది. సరిగ్గా ఇదే సమ యంలో రంగంలోకి దిగుతున్నారు కొందరు మూడో వ్యక్తులు. రూపాయి బలమున్న కొందరు ఆర్థికంగా బద్ధులైన వ్యక్తులు.. వ్యూహాత్మకంగా ఇద్దరు ప్రధాన అభ్యర్థులను మేనేజ్ చేసే పద్ధతి నేడు సర్వ సాధారణమైపోయింది.

పోటీలో ఉన్న ఇద్దరు అభ్యర్థుల చెరో వైపు నుంచి భారీగా లక్షల్లో ముట్టజెప్పి, నామినేషన్ల గడువు ముగిసే సమయానికి వారిని పోటీ నుంచి తప్పుకునేలా చేయడమో లేదా మూడో వ్యక్తిని బరిలో నిలిపి అందరినీ శాంతింపజేయడమో చేస్తున్నారు. ఇలా రాత్రికి రాత్రే జరిగే చీకటి ఒప్పందాలతో ఆ పంచా యతీని ఏకగ్రీవం చేసుకుంటున్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఎవరికోసం? గ్రామాల్లో అభివృద్ధి వేగంగా జరగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్ర భుత్వం ఓటర్ల సంఖ్య ఆధారంగా ప్రోత్సాహక నిధులను కేటాయిస్తోంది. 5,000 నుంచి 10,000 ఓ టర్లు ఉన్న పంచాయతీలకు, అలాగే 10,000 నుంచి 20,000 వరకు ఓటర్లున్న పంచాయతీలకు తగ్గ ట్టుగా లక్షల్లో ప్రత్యేక నిధులను ఇస్తోంది.గ్రామాలలో వర్గాలు లేకుండా ఐక్యంగా ఉంటే అభివృద్ధి చెందుతుందనేది ఈ పథకం వెనుక ఉన్న సదుద్దేశం. కానీ, ఈ నిధులపై కన్నేసి, లేదా తమ పదవికి ఎదురులేకుండా చేసుకోవడానికి కొందరు కోట్లలో ఖర్చు పెట్టి ఏకగ్రీవాలకు తెరలేపుతున్నారు.

లాభం మాట ఏమో కానీ.. నష్టమే !

ఇలా డబ్బుతో కొనుగోలు చేసే ఏకగ్రీవాల వల్ల చివరికి నష్టపోయేది గ్రామ ప్రజలేనని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

అవినీతికి తొలిమెట్టు: ఎన్నికల ముందే లక్షలు ఖర్చు పెట్టిన వ్యక్తి.. ఆ తర్వాత పదవిలోకి వచ్చాక ఆ డబ్బును రెట్టింపు చేసుకోవడానికి ప్రయత్నిస్తాడు. ఫలితంగా పంచాయతీ నిధుల్లో గోల్మాల్, అవినీతికి ద్వారాలు తెరుచుకుంటాయి.

ప్రజల గొంతు నొక్కడం: ఓటు హక్కు ద్వారా నాయకుడిని ప్రశ్నించే హక్కును ప్రజలు కోల్పోతారు. డబ్బుతో పదవిని దక్కించుకున్న వ్యక్తికి ప్రజల కంటే తన పెట్టుబడి గురించే ఎక్కువ చింత ఉంటుంది. సమర్థులైన నాయకులకు అడ్డుకట్ట: కేవలం సేవా దృక్పథం, నిజాయితీ ఉన్న సామాన్యులు లేదా యువత ఎన్ని మంచి ఆలోచనలు ఉన్నా.. ఈ ధన రాజకీయాల ముందు నిలబడలేక వెనకడుగు వేయాల్సి వస్తోంది.

ఆదర్శం ఎక్కడ ఎలాంటి ప్రలోభాలు లేకుండా, గ్రామంలోని ప్రజలందరూ గ్రామ శ్రేయస్సును కోరుకుంటూ స్వచ్ఛందంగా ఒక మంచి వ్యక్త